క్లుప్తంగా

బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

వీరవాసరం: దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీరవాసరం కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. క్లబ్ సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ బాణసంచా కాల్చడం వల్ల వచ్చే వాయు, శబ్ద కాలుష్యం గురించి వివరించారు. అలాగే బాణసంచా కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించడం, కాళ్లకు చెప్పులు వేసుకోవడం, చెవిలో దూదులు పెట్టుకోవడం వంటి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీలైనంతవరకు పటాసులు లేకుండా దీపావళి జరుపుకోవడం సరైనదని వివరించారు. కార్యక్రమంలో కాపు వనిత క్లబ్ సభ్యులు ట్రెజరర్ కుంచే వేణు, గుండా సరస్వతి, సత్యకుమారి, నాగమణి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

కాళ్ల: ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలు పోరాటాల ద్వారా సాధించుకున్నవి మాత్రమేనని, ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద కాదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి అన్నారు. కాళ్ళ మండలం కోపల్లె హైస్కూల్లో ఆదివారం జరిగిన యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బోధనేతర కార్యక్రమాలు తొలగించినప్పుడు మాత్రమే పాఠశాలలలో మెరుగైన ఫలితాలు సాధించగలమన్నారు. అనంతరం యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీఎస్ విజయ రామరాజు, కె.శ్రీదేవి, పట్టాభిరామయ్య, సీహెచ్ ప్రసాదరావు, జి.రామకృష్ణంరాజు, బీఆర్ఎంకే స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ పోరాటం



వీరవాసరం మండలంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్న చినమిల్లి వెంకటరాయుడు



ఎన్నార్పీ అగ్రహారంలో కోటిసంతకాల సేకరణ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దొంగపిండిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న చినిమిల్లి

వీరవాసరం: ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ఆదివారం మండలంలోని తోలేరు, పెరికి పాలెం, నందమూరి గరువు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి చినమిల్లి వెంకటరాయుడు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య విద్య అందించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో 17 కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ పేద ప్రజలకు వైద్య విద్య అందకుండా చేయాలని చూడడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వీరవాసరం మండల అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ, తోకలపూడి సర్పంచ్ వీరవల్లి శ్రీనివాస్, మండపాక రాంబాబు, కడలి శ్రీరాములు, మేక శ్రీను, ముద్రగడ యేసు రాజు, పులగం గున్నయ్య, నక్కెళ్ల అప్పారావు, పెరికి పాలెం సర్పంచ్ వెంకటేశ్వరరావు, గుండుబోయిన శ్రీను, బుడితి అల్లం రాజు, భీమవరం మండలం రాయలం గ్రామ అధ్యక్షుడు చినిమిల్లి వెంకటరామయ్య, పార్టీ సీనియర్ నాయకులు అడప బాబ్జి, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎన్నార్పీ అగ్రహారంలో కోటిసంతాల సేకరణ

ఉండి: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ నాయకులంతా పోరాటం చేయాలని పార్టీ జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు గలావిల్లి ధనుంజయ అన్నారు. ఆదివారం ఎన్నార్పీ అగ్రహారంలో గ్రామపార్టీ అధ్యక్షుడు నలభా పోతురాజు ఆధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ పేదలకు వైద్య విద్య అందించేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల నిర్మాణం ఒకేసారి ప్రారంభించి ఏడు కాలేజీలను ప్రారంభించారని అన్నారు. మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉండగా కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయడం ముమ్మాటికీ రాష్ట్రప్రజలను మోసగించడమేనని అన్నారు. రాష్ట్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేసి పేదలకు మేలు జరిగేలా చూద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నలభా పోతురాజు, ఎంపీటీసీ మున్నలూరి సువర్ణలక్ష్మీ, బుతాళ పుష్పకుమారి, రెడ్డి శ్రీనివాస్, కడలి సింహాచలం, పిన్నింటి రాము, దేవరకొండ రాము, బులుసు రామకృష్ణ, గండేటి నాగరాజు, పెదపూడి చినబాబు, సన్నీ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు గాలికొదిలేసిన కూటమి

భీమవరం అర్బన్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు 18 నెలలు గడుస్తున్నా ప్రజా సమస్యలు గాలికొదిలేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త చినమిల్లి వెంకటరాయుడు మండిపడ్డారు. మండలంలోని దొంగపిండి గ్రామంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చినమిల్లి వెంకటరాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీ కరణ చేయడం దారుణమన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపేవరకు ప్రజలు, ప్రజా సంఘాలు పార్టీలకతీతంగా ముందుకు వచ్చి కోటి సంతకాల సేకరణలో సంతకాలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, వైస్ ఎంపీపీ తిరుమాని గంగా భవాని, రేవు రాంబాబు, తిరుమాని ధనంజయ రాజు, గంటా రాహుల్ రిచర్డ్స్, పెనుమాల నరసింహస్వామి, రేవు బాలకృష్ణ, నాగిడి తాతయ్య, గుద్దటి ఆంజనేయులు, తిరుమాని నాగేశ్వరరావు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ మెథడాలజీ వర్క్‌షాప్

భీమవరం: స్థానిక విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వారం రోజులపాటు జరిగిన అంతర్జాతీయ మెథడాలజీ వర్క్ షాప్ ఆదివారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు, ఆర్గనైజింగ్ చైర్ గణితశాస్త్ర విభాగాధిపతి డా ఆర్ఎల్ఎస్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్‌లో జాతీయ అంతర్జాతీయ నిపుణులు (ఇథియోపియా, మలేషియా, ఒమాన్, మస్కట్ నుంచి) ఏఐ టూల్స్, మిషన్ లెర్నింగ్ ఆల్గోరిథమ్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ సిటీ సిస్టమ్స్‌పై తమ అనుభవాలను పంచుకున్నారని తెలిపారు.

కళతప్పిన దీపావళి

వెలవెలబోయిన బాణసంచా దుకాణాలు

ఉండి: కూటమి సర్కారు చలవతో దీపావళి పండుగ కళ తప్పింది. బాణసంచా కొనేవారు లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. ఒకపక్క టపాసుల ధరలు మోత మోగుతుండడంతో, మరో పక్క కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు తూట్లు పొడవడంతో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పండుగ సైతం ఉసూరుమనే పరిస్థితి దాపురించింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలను అన్ని విధాల ఆదుకున్నారు. దీంతో ఏ పండుగ వచ్చినా ప్రజల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యేది. జగనన్న చేయూత, జగనన్న చేదోడు, అమ్మ ఒడి, రైతు భరోసా, విద్యాదీవెన, విద్యాకానుక, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, లానేస్తం, విదేశీ విద్యాదీవెన అంటూ పలు రకాల సంక్షేమ పథకాల లబ్ధిని చెప్పిన తేదీకి బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసేవారు. దాంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ప్రతీ పండుగను ఆనందంగా జరుపుకునేవారు. కానీ కూటమి సర్కార్ వచ్చిన తరువాత ఎన్నిక వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేసింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కొద్దిమందికే అందిచగా, ఆటోవాలాలకు కఠిన నిబంధనలతో చాలా మందికి ఎగ్గొట్టారు. ఉచిత బస్ ప్రకటించినా బస్సు సర్వీసులను తగ్గించేయడంతో మహిళల అవస్థలు వర్ణనాతీతం. ఇక 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఎగ్గొట్టారు. నిరుద్యోగ భృతి ఊసేలేదు. ఉద్యోగాలు లేనేలేవు ఇలా చెప్పింది ఒకటి చేసేది మరొకటి అన్నట్లు కూటమి పాలన ఉండటంతో ప్రజలంతా లబోదిబోమంటున్నారు.



ఉండిలో కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్న బాణసంచా దుకాణాలు

కొనేవారు లేరు



గతంలో దీపావళికి ఒకటి, రెండు రోజుల ముందుగానే బాణసంచా కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడేవారు. కానీ ఇప్పుడు ఎవరూ బాణసంచా కొనుగోలు చేయడం లేదు. దీపావళి పండుగ సంతోషం లేనేలేదు. పెట్టిన పెట్టుబడి వస్తే చాలు.

– రాయి సతీష్, బాణసంచా వ్యాపారి, ఉండి

పండుగ అంటే జగన్ పాలనలోనే



ఏ పండుగ అయినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గొప్పగా జరిగాయి. సంక్షేమ పథకాల ద్వారా లభించిన నగదుతో ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంది. కానీ ఇప్పుడు అదేమీ లేదు. అంతా నీరసం, నిస్పృహ కనిపిస్తుంది.

– అంగర రాంబాబు, ఉండి

జిల్లా యువజన విభాగంలో నియామకాలు



లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి



జోగి నాగరాజు, జిల్లా కార్యదర్శి



రాజేష్‌వర్మ, వైస్ ప్రెసిడెంట్



అబ్రహం, కార్యవర్గ సభ్యులు



రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు

ఆకివీడు: అంకిత భావంతో పనిచేస్తూ వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషిచేస్తున్న ఉండి నియోజకవర్గంలోని పలువురు యువకులకు వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగంలో స్థానం లభించింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్. నర్సింహరాజు సూచనల మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం నియామకాలు జరిగాయి. పదవులు లభించిన వారిలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బొర్రా లక్ష్మణరావు, కార్యదర్శిగా జోగి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గంద్రాజు రాజేష్ వర్మ, కార్యవర్గ సభ్యులుగా చిలకలపాటి అబ్రహం, తమ్ము రామాంజనేయులు ఉన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువతను పార్టీలోకి ఆకర్షించేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని వారు తెలిపారు.

మెప్మా ఎస్ఎల్ఎఫ్ దస్త్రాల దుర్వినియోగంపై ఫిర్యాదు

భీమవరం: మెప్మా ఎస్ఎల్ఎఫ్ దస్త్రాలను దుర్వినియోగం చేసి, యాప్‌లో తప్పుగా తన పేరుతో ఆపరేట్ చేశారనే ఫిర్యాదు అందిందని వన్‌టౌన్ ఎస్సై బి.వై కిరణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని 4వ వార్డు సర్సయ్య అగ్రహారానికి చెందిన ఎం.హైమావతి, మరో అయిదుగురు సభ్యులు ఎస్ఎస్ఎఫ్‌కు సంబంధించిన రికార్డులు, పొదుపు ఖాతాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో ఎస్ఎల్ఎఫ్ సమావేశంలో ఆర్థిక వివరాల నిమిత్తం అప్పగించిన అకౌంట్ పుస్తకాలను మెప్మా భీమవరంలో ఆర్పీగా పనిచేస్తున్న సుగుణ కుమారి అప్పగించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుదారు పేరున మొబైల్ నంబర్, ప్రొఫైలింగ్ యాప్ యాక్టివేట్ చేసి, అక్రమాల్లో తనను ఇరికించాలనే ఉద్దేశం ఉందనే అనుమానం వ్యక్తం చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అన్నసమారాధన

ఆకివీడు: అఖండ అన్న సమారాధనలతో స్నేహభావం పెంపొందుతుందని స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కిమిడి అరుణ కుమారి, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌ఛార్జి మోరా జ్యోతిరెడ్డి అన్నారు. స్థానిక ఆనాల చెరువు వద్ద వీరాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. ముగింపు సందర్భంగా ఆదివారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు.

CHANGE OF NAME

I, EARLAPATI APPARAO S/o. Earlapati Suryanarayana, D.NO: 19-6-7, Janapala vari veedi, S.P Street, Bhimavaram, Pin 534 201 W.G.Dt., A.P. I have changed my name from ERLAPATI APPA RAO (Old Name) to EARLAPATI APPA RAO (New Name) hence forth I am being called EARLAPATI APPARAO for all purposes.

CHANGE OF NAME

I, EARLAPATI PRAMEELA DEVI W/o. EARLAPATI APPARAO, D.No: 19-6-7, Janapala vari veedi, S.P Street, Bhimavaram, Pin 534 201 W.G.Dt., A.P. I have changed my name from ERLAPATI PRAMEELA DEVI (Old name) to EARLAPATI PRAMEELA DEVI (New name) hence forth I am being called EARLAPATI PRAMEELA DEVI for all purposes.

జీఎస్టీపై అవగాహన పెంచాలి

భీమవరం(ప్రకాశం చౌక్) : జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్‌లో నిర్వహించిన సూపర్ జీఎస్టీ బజారు ఆదివారం ముగిసింది. పితాని మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

